# ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న
అక్షయపాత్ర ఫౌండేషన్, వేదిక సైన్స్ క్లబ్ ప్రతినిధులు

సీతమ్మధార : పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీ హెచ్ పాఠశాలలో విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్, వేదిక సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతం యూనివర్శిటీ సహాయ ఉపకులపతి కె.శివరామకృష్ణ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షయ పాత్రం ఫౌండేషన్ స్వామిజీ అంబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవలన్నారు. ఈ కార్యక్రమంలో 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఉప విద్యశాఖాధికారిణి ఉషారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 11 July 2017
epaper.andhrajyothy.com//c/20455327